## క్లుప్తంగా


### నూతన సంవత్సరంలో అంతా మంచి జరగాలి


మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి


ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి

**ఉరవకొండ:** 2025 నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, సంతోషాలతో ఉండాలని మాజీ ఎమ్మెల్యే, పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి, ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి ఆకాంక్షించారు. మంగళవారం ఓ ప్రకటనలో ఉరవకొండ నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

### ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు


మెట్టు గోవిందరెడ్డి, మాజీ ఎమ్మెల్యే

**రాయదుర్గం:** నియోజకవర్గ ప్రజలు, కార్యకర్తలు, నాయకులు, ప్రతి ఒక్కరికీ మాజీ ఎమ్మెల్యే, పార్టీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. 2025 లో అన్నీ శుభాలే జరగాలని, ఈ కొత్త ఏడాది ప్రతి ఇంటి కొత్త కాంతులు నింపాలన్నారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసేందుకు వచ్చే వారంతా పూలు, శాలువాలు, బొకేలతో కాకుండా నోట్‌పుస్తకాలు, పెన్నులు తీసుకురావాలని తెలిపారు.

### రెవెన్యూ సమస్యలకు సత్వర పరిష్కారం

- ఆర్డీఓ వసంతబాబు


వినతులు స్వీకరిస్తున్న ఆర్డీఓ వసంతబాబు

**కంబదూరు:** గ్రామాల్లో దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న రెవెన్యూ సమస్యలను సత్వరమే పరిష్కరిస్తున్నట్లు ఆర్డీఓ వసంతబాబు అన్నారు. మంగళవారం ములకనూరు గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సులో ఆర్డీఓ పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ బాలకిషన్ ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

### హెల్మెట్ భారం కాదు..భరోసా

- కళ్యాణదుర్గం డీఎస్పీ రవిబాబు


హెల్మెట్లు అందిస్తున్న డీఎస్పీ రవిబాబు

**రాయదుర్గం:** ఉరుకులు, పరుగుల జీవితంలో వేగానికి ఉన్న ప్రాధాన్యత ప్రాణానికి ఇవ్వడం లేదని కళ్యాణదుర్గం డీఎస్పీ రవిబాబు అన్నారు. రాయదుర్గం అర్బన్ సీఐ జయనాయక్ ఆధ్వర్యంలో బజాజ్, హోండా, హీరో షోరూమ్‌ల దాతృత్వం, హీరో షోరూం మహ్మద్ ఇలియాస్ సహకారంతో పోలీసులు, పాత్రికేయులు, ప్రజలకు 100 హెల్మెట్లు ఉచితంగా అందించారు. అర్బన్ పీఎస్ నుంచి వినాయక సర్కిల్ వరకు పోలీసులు, పాత్రికేయులు సంయుక్తంగా కలసి హెల్మెట్లు ధరిస్తూ ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. డీ హీరేహాళ్, బొమ్మనహాళ్ ఎస్‌ఐలు గురుప్రసాద్‌రెడ్డి, నబీరసూల్, హెడ్‌కానిస్టేబుల్ బాలు, సిబ్బంది, పాత్రికేయులు, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

### రథం నిర్మాణానికి రూ.లక్ష విరాళం


ఆలయ కమిటీకి విరాళం అందిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

**కుందుర్పి:** అప్పిలేపల్లి ఆంజనేయస్వామి నూతన రథం నిర్మాణానికి వైఎస్సార్‌సీపీ రైతు సంఘం మండల అధ్యక్షుడు పెద్దప్పయ్య, యువజన నాయకులు భీమప్ప తదితరులు రూ.లక్ష విరాళంగా మంగళవారం అందించారు. అలాగే కుందుర్పి బోర్‌వెల్ లక్ష్మణమూర్తి రథం నిర్మాణం కోసం రూ.లక్ష అందించినట్లు సర్పంచ్ అతావుల్లా తదితరులు తెలిపారు.

### వీధిదీపాల ఏర్పాటుకు చర్యలు

**రాయదుర్గంటౌన్:** పట్టణంలోని ప్రధాన రహదారిలోని డివైడర్లు, అనేక వీధులు, శివారు కాలనీల్లో వీధిదీపాల వెలగక ప్రజలు పడుతున్న ఇబ్బందులపై ఎట్టకేలకు మున్సిపల్ అధికారులు స్పందించారు. దాదాపు నాలుగైదు నెలల నుంచి వీధిదీపాల కొరతతో ప్రజలు పడుతున్న ఇబ్బందులను ఇటీవల 'సాక్షి'లో 'దుర్గం'లో అంధకారం' శీర్షికన వార్త ప్రచురితమైంది. దాదాపు 417 లైట్ల మరమ్మతులకు మెటీరియల్ తెప్పించి మరమ్మతులు చేయించారు. సోమవారం నుంచి క్షేత్రస్థాయిలో లైట్ల ఏర్పాటుకు డీఈ రవిప్రకాష్‌నాయుడు, ఏఈ ప్రతాప్‌లు చర్యలు చేపట్టారు.

# పార్టీకి పూర్వ వైభవం తీసుకొద్దాం

- పార్టీ సమన్వయకర్త డాక్టర్ తలారి రంగయ్య


మాట్లాడుతున్న పార్టీ సమన్వయకర్త తలారి రంగయ్య

**కళ్యాణదుర్గం:** నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ పార్టీకి పూర్వ వైభవం తీసుకొద్దామని, అందుకు పార్టీ శ్రేణులు కలిసికట్టుగా ముందుకు సాగాలని పార్టీ సమన్వయకర్త డాక్టర్ తలారి రంగయ్య సూచించారు. మంగళవారం స్థానిక వైఎస్సార్‌సీపీ పార్టీ కార్యాలయంలో కళ్యాణదుర్గం మున్సిపాలిటీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి తిప్పేస్వామి, పార్టీ సీనియర్ నేత మాదినేని ఉమా మహేశ్వర నాయుడుల సమక్షంలో మున్సిపాలిటీ నూతన కన్వీనర్ ఎంపిక కోసం పార్టీ నేతల అభిప్రాయాలు స్వీకరించారు. అనంతరం నేతలు మాట్లాడుతూ పార్టీ అధికారంలో లేకపోయినా ప్రజల పక్షాన ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందన్నారు. మున్సిపాలిటీ పరిధిలో పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా అందరూ కలిసి కట్టుగా పనిచేయాలని సూచించారు. అనంతరం పార్టీ అధిష్టానం మేరకు కన్వీనర్ల ఎంపిక ప్రక్రియలో అందరికీ ఆమోద యోగ్యంగా నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ గోపారం శ్రీనివాసులు, మున్సిపల్ చైర్మన్ రాజ్‌కుమార్, వైస్ చైర్మన్ జయం ఫణి, కౌన్సిలర్లు సుధీర్, లక్ష్మన్న, పరమేశ్వరప్ప, శ్రీకాంత్‌రెడ్డి, హరి, కోఆప్షన్ సభ్యుడు అఫ్జల్, సీనియర్ నాయకులు నారాయణపురం వెంకటేశులు, నరేంద్రరెడ్డి, గోళ్ల సూరి, యర్రంపల్లి కృష్ణమూర్తి, నాగరాజు, ఉమాపతి, శ్రీకాంత్, రేవన్న గౌడ్, గణేష్, పరంధామరెడ్డి, షేక్షావలి, టైలర్ శీను, బిక్కిహరి, జోసెఫ్ కిశోర్, హబీబ్, గుప్తా, రమేష్, జాకీర్, నాగరాజు, రామిరెడ్డి, బసిరెడ్డి, ఉమేష్, పాండు, దొడగట్ట సూరి, బసవరాజు, మాజీ జెడ్పీటీసీ రాజగోపాల్, ఎస్సీ సెల్ తిప్పేస్వామిలతో పాటు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

**ప్రజలు సుఖశాంతులతో ఉండాలి**

**కళ్యాణదుర్గం:** నూతన సంవత్సరంలో ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలని మాజీ ఎంపీ, కళ్యాణదుర్గం వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త డాక్టర్ తలారి రంగయ్య కోరుకున్నారు. మంగళవారం ఆయన నియోజకవర్గ ప్రజలకు 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్త ఏడాదిలో రైతులు, కర్షకులు, ఉద్యోగులు, మహిళలు, వృద్ధులు, పిల్లలు, విద్యార్థులు సుఖశాంతులతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు.

## అర్హులందరికీ పింఛన్ల పంపిణీ

- డ్వామా పీడీ సలీంబాషా

**బ్రహ్మసముద్రం :** అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు పంపిణీ చేయాలని మండల స్పెషల్ ఆఫీసర్, డ్వామా పీడీ సలీంబాషా అన్నారు. మంగళవారం నాగిరెడ్డిపల్లిలో సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ఇంటివద్దకే వెళ్లి పింఛన్లు పంపిణీ చేయాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ నందకిశోర్ , ఉపాధి హామీ ఏపీఓ పండరీష్, పంచాయతీ కార్యదర్శి మంజుల, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**నూతన పింఛన్లు పంపిణీ**

**బొమ్మనహాళ్:** అర్హులందరికీ పింఛన్లు పంపిణీ చేస్తున్నట్లు ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం నేమకల్లులో నూతనంగా మంజూరైన 42 మందికి పింఛన్లు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే కాలవ మాట్లాడుతూ నేమకల్లు గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దుతున్నామన్నారు. రూ. 3.75 కోట్లతో నేమకల్లు ఆంజనేయస్వామి ఆలయ ఆధునికీకరణ చేస్తామన్నారు. తహసీల్దార్ మునివేలు, ఎంపీడీఓ దాస్‌నాయక్, ఈఓపీఆర్‌డీ దాస్ పాల్గొన్నారు.

## హంద్రీనీవా పథకంపై త్వరలోనే ప్రకటన

- మంత్రి పయ్యావుల కేశవ్

**వజ్రకరూరు:** రాయలసీమకు నీరు తెచ్చేందుకు కృషి చేస్తామని ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. త్వరలో హంద్రీనీవాపథకంపై ప్రకటన చేయనున్నట్లు వెల్లడించారు. మంగళవారం రూపానాయక్ తండా (వెంకటాంపల్లి పెద్దతండా)లో ఎన్‌టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. అనంతరం గ్రామంలోని బంజారాల ఆరాధ్యదైవం సంత్‌సేవాలాల్ మహరాజ్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమానంగా భావించి ముందుకెళ్తున్నామన్నారు. తాగునీటి సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివాస్, ప్రత్యేకాధికారి ఆదిశేషానాయుడు, బంజారా సంఘం జాతీయ నాయకుడు కేశవనాయక్, ఎంపీపీ రమావత్‌దేవి, సర్పంచులు శివాజీనాయక్, కమలమ్మ, మాజీ జెడ్పీటీసీ తులసీదాస్‌నాయక్, బంజారా సంఘం నాయకుడు సుబ్రమణ్యం నాయక్, తహసీల్దార్ నయాజ్ అహమ్మద్, ఎంపీడీఓ రవిప్రసాద్, ఈఓఆర్డీ దామోదర్‌రెడ్డి, గ్రామ కార్యదర్శి మురళి పాల్గొన్నారు.

## ఇంటి స్థలం కోసం ఘర్షణ

**కళ్యాణదుర్గం రూరల్:** మోరేపల్లిలో ఇంటి ఆవరణ స్థలం కోసం ఇరువర్గాల వారు దాడి చేసుకున్నారు. పోలీసుల వివరాలు.. మోరేపల్లికి చెందిన ప్రసాద్, రామన్నకు అదే గ్రామానికి చెందిన కుళ్లాయి, రామచంద్రకు ఇంటి ఆవరణలో ఉన్న స్థలం కోసం వివాదం ఉంది. మంగళవారం ఇదే స్థలం వివాదంలో పరస్పరం దాడి చేసుకున్నారు. దాడిలో ప్రసాద్, రామన్నలు గాయపడ్డారు. వెంటనే స్థానికులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రూరల్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## యువతతోనే దేశాభివృద్ధి సాధ్యం

**కూడేరు:** యువతతోనే దేశాభివృద్ధి సాధ్యమని, ఎన్‌సీసీ క్యాడెట్లు చిన్నతనం నుంచే దేశభక్తిని అలవర్చుకొని దేశాభివృద్ధికి పాటుపడాలని ఎన్‌సీసీ క్యాంప్ కమాండర్ కల్నల్ కులకర్ణి సూచించారు. బ్రాహ్మణపల్లి వద్ద ఎన్‌సీసీ నగర్‌లో 10 రోజులు పాటు సాగిన 12వ సీఏటీసీ ఎన్‌సీసీ శిక్షణ తరగతులు మంగళవారం ముగిశాయి. ముగింపు సందర్భంగా క్యాంప్ కమాండర్ మాట్లాడారు. క్యాడెట్లు ఉత్సాహంగా ఉల్లాసంగా స్టెప్పులు వేశారు. కార్యక్రమంలో ఎన్‌సీసీ అధికారులు, కర్నూల్, అనంతపురం, నంద్యాల, పుట్టపర్తి జిల్లాల క్యాడెట్లు పాల్గొన్నారు.

## స్టేషన్‌ను తనిఖీ చేసిన డీఎస్పీ

**గుమ్మఘట్ట:** మండల పోలీస్ స్టేషన్ కార్యాలయాన్ని కళ్యాణదుర్గం డీఎస్పీ రవిబాబు ఆకస్మికంగా తనిఖీ చేసి, రికార్డులు పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. మట్కా,గ్యాంబ్లింగ్, గంజాయి ఉక్కుపాదం మోపాలని ఎస్‌ఐ ఈశ్వరయ్యకు సూచించారు.

## పౌరహక్కులపై అవగాహన అవసరం

**బ్రహ్మసముద్రం :** పౌరహక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తహసీల్దార్ సుమతి తెలిపారు. మంగళవారం భైరసముద్రంలో పౌరహక్కుల అవగాహన సదస్సు నిర్వహించారు. కుల వివక్ష , అంటరానితనం, హక్కులకు భంగం కలిగించడం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆర్‌ఐ నాగిరెడ్డి , వీఆర్వో నాగరాజు, ఏఎస్‌ఐ తిమ్మరాజు, హాస్టల్ వార్డెన్ శ్రీనివాసులు , హెచ్ జీ వీరేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

**గుమ్మఘట్ట:** పౌర హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తహసీల్దార్ శ్రీనివాసులు, ఎస్‌ఐ ఈశ్వరయ్య తెలిపారు. మండలంలోని పూలకుంటలో పౌరహక్కులపై ఆర్డీటీ పాఠశాలలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి కొల్లప్ప,ఆర్‌ఐ రామాంజనేయులు పాల్గొన్నారు.

**చట్టాలపై అవగాహన అవసరం**

**కళ్యాణదుర్గం రూరల్:** చట్టాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమని తహసీల్దార్ భాస్కర్ సూచించారు. మంగళవారం మండలంలోని శీబాయి గ్రామంలో పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు.

## మొదటి వారంలో కందుల కొనుగోలు ప్రారంభిస్తాం


ఉరవకొండ మార్కెట్‌యార్డు ఆవరణలో కందుల నాణ్యతను పరిశీలిస్తున్న మార్క్‌ఫెడ్ డీఎం

**ఉరవకొండ:** ఉరవకొండ వ్యవసాయ శాఖ డివిజన్ పరిధిలోని ఉరవకొండ, గుంతకల్లు, వజ్రకరూరు, విడపనకల్లు మండలాల్లోని కందులను ఈనెల మొదటి వారంలో కొనుగోలు చేస్తామని మార్క్‌ఫెడ్ డీఎం పెన్నేశ్వరి తెలిపారు. మంగళవారం స్థానిక వ్యవసాయ మార్కెట్‌యార్డు ప్రాంగణంలో కందుల నాణ్యతను మార్క్‌ఫెడ్ డీఎం, వ్యవసాయ శాఖ ఎడీఏ పద్మజ, ఉరవకొండ పీఏసీఎస్ సీఈఓ గౌస్‌సాహెబ్ పరిశీలించారు. అనంతరం డీఎం మాట్లాడుతూ మార్క్‌ఫెడ్, నాఫెడ్ ద్వారా క్వింటా మద్దతు ధర రూ.7,550కు కొనుగోలు చేస్తామన్నారు.

### రాష్ట్ర స్థాయి సైన్స్ పోటీల్లో విజేత ఆశ్రిత


రాష్ట్ర స్థాయి సైన్స్‌పోటీల్లో విజేత అశ్రితతో గైడ్ టీచర్ వెంకట్, హెచ్‌ఎం రాజేశ్వరి

**ఉరవకొండ:** ఉరవకొండ ప్రభుత్వ జెడ్పీ సెంట్రల్ ఉన్నత పాఠశాల 8వ తరగతి విద్యార్థిని అశ్రిత రాష్ట్ర స్థాయి సైన్స్ ప్రతిభాన్వేషణ పోటీల్లో విజేతగా నిలిచింది. సోమవారం విజయవాడలో జాతీయ ప్రణాళిక వాస్తు కళా విద్యాయంలో జరిగిన 2024 రాష్ట్ర స్థాయి కౌశల్ సైన్స్ ప్రతిభాన్వేషణ పోటీలు జరిగాయి. ఇందులో పోస్టర్ ప్రెజెంటేషన్ అంశంలో కన్సొలేషన్ అవార్డు, రివార్డు కింద విద్యార్థిని అశ్రితకు రూ.3 వేల నగదు బహుమతి అందుకుంది. గైడ్ టీచర్ వెంకట్ తాడికొండకు ఉత్తమ గైడ్ టీచర్‌గా ప్రశంసా ప్రతాన్ని అందించారు.

### పింఛన్లు తొలగించొద్దు

**ఉరవకొండ:** గత ఐదేళ్ల వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయంలో ప్రతి నెలా పింఛన్ అందించి ఆదుకున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయినప్పటి నుంచి 3 నెలలుగా పింఛన్ ఇవ్వకుండా వందలాది మందివి నిలిపివేశారు. పింఛన్ మీద ఆధార పడి బతికే మాకు పింఛన్లు తొలగించి మా కడుపులు కొట్టద్దు అంటూ రేణుమాకుపల్లికి చెందిన డబ్బు, చర్మ కళాకారులు పెద్ద రామాంజినేయులు, మారుతి, నాగరాజు, చిన్నరామాంజనేయులు, నరసింహులు, ఓబుళేసు, ఓబయ్య ఎంపీడీఓ కార్యాలయానికి మంగళవారం చేరుకొని ఎంపీడీఓను నిలదీశారు. ఉరవకొండ నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి వందలాది మందిని అనర్హులుగా చూపుతూ పింఛన్‌లను తొలగించింది.

### ఉద్యోగాలకు 20 మంది ఎంపిక

**ఉరవకొండ:** చిన్నముస్టూరు వద్ద ఉన్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో తిరుపతికి చెందిన ఏసీ మ్యానుఫ్యాక్చరింగ్ కంపెనీ (టడా) ఆధ్వర్యంలో మంగళవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఇందులో 20 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు. వీరికి కంపెనీ హెచ్‌ఆర్ మేనేజర్ దొరబాబు నియమాక పత్రాలు అందించారు. కార్యక్రమంలో ట్రిపుల్ ఈఈఈ, సివిల్ ఇంజనీరింగ్ విభాగం అధిపతులు సురేష్‌బాబు, సులోచన తదితరులు పాల్గొన్నారు.

### రోడ్డు ప్రమాదంలో గూళ్యపాళ్యం వాసి మృతి

**వజ్రకరూరు:** కొనకొండ్ల గ్రామ పరిసర ప్రాంతంలో మంగళవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో గూళ్యపాళ్యం గ్రామానికి చెందిన ఎం.సుంకన్న (52) మృతి చెందాడు. మృతుని భార్య ఉసేనమ్మ, ఒక కుమారుడు, కుమార్తెఉన్నారు. సర్పంచు కురుబ లక్ష్మయ్య బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

### బేకరీలపై లీగల్ మెట్రాలజీ ఇన్‌స్పెక్టర్ దాడులు

**రాయదుర్గంటౌన్:** పట్టణంలోని పలు బేకరీలపై తూనికలు, కొలతలశాఖ ఇన్‌స్పెక్టర్ శంకర్ మంగళవారం దాడులు చేశారు. వినియోగదారులకు తక్కువ బరువుతో కేక్‌లు విక్రయిస్తూ మోసం చేస్తున్నట్లు గుర్తించారు. దాదాపు 250 గ్రామాల నుంచి 900 గ్రామాల దాకా బరువు తగ్గినట్లు అధికారి తనిఖీల్లో వెల్లడైంది. తక్కువ తూకాలతో మోసం చేస్తున్న ఎస్‌ఎల్‌వీ అయ్యంగార్, బెంగళూరు బేకరి, సిద్దేశ్వర స్వీట్ కేక్ హౌస్, బెంగళూరు అయ్యంగార్ బేకరీలకు రూ.15 వేల చొప్పున అపరాధ రుసుం వసూలు చేశారు

### ఇరుముడులతో శబరిమలకు మాలధారులు

**బొమ్మనహాళ్:** మండలంలోని ఎల్‌బీనగర్‌లో అయ్యప్ప స్వామి మాలను స్వీకరించిన మాలధారులు ఇరుముడులను సమర్పించేందుకు మంగళవారం శబరిమలకు బయల్దేరి వెళ్లారు.

## రాయదుర్గంలో నూతన సంవత్సర సందడి


బేకరీ వద్ద కేక్ కొనుగోళ్లతో నెలకొన్న సందడి

**రాయదుర్గంటౌన్/రాయదుర్గం:** రాయదుర్గం, కళ్యాణదుర్గం, ఉవరకొండ నియోజకవర్గాల ప్రజలు 2024 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ 2025 కొత్త ఏడాదికి స్వాగతం పలికారు. ఆటపాటలతో యువత ఉత్సాహంగా గడిపారు. కేరింతలు కొడుతూ గంతులేసి ఏగిరారు. అర్ధరాత్రి 12 దాటాక భారీ కేక్‌లు కోస్తూ సంబరాలు చేసుకున్నారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ ఒకరినొకరు ఆలింగనం చేసుకున్నారు. ఇళ్లవద్ద స్పీకర్ సౌండ్లు ఏర్పాటు చేసి డ్యాన్సులు చేశారు. వాట్సాప్‌ల వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. రంగులు చల్లుకున్నారు. పట్టణంలోని వినాయక సర్కిల్ వద్ద యువత కేక్‌కట్‌చేసేలా ఏర్పాట్లు చేశారు.

**కేక్ కొనుగోళ్లతో దుకాణాల్లో సందడి**

రాయదుర్గం పట్టణంలో న్యూ ఇయర్ సందడి నెలకొంది. చిన్నారులు మొదలకొని పెద్దలు, యువకులు కేక్‌లు కొనుగోళ్లు, దుస్తులు, ఇతర సామగ్రి కొనుగోలుకు ఆసక్తి చూపారు. దీంతో లక్ష్మీబజార్ నుంచి పాత బస్టాండ్, వినాయక సర్కిల్, బళ్లారి రోడ్లలో వ్యాపార దుకాణాలు కిటకిటలాడాయి.